క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

వీరపునాయునిపల్లె : మండలంలోని వెల్దుర్తి గ్రామంలో శనివారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పర్యటించనున్నట్లు మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

నేటి నుంచి ఎన్నికల ప్రచారం

వేముల : మండలంలో శనివారం నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ఇన్‌చార్జి నాగేల్ల సాంబశివారెడ్డి తెలిపారు. మండలంలోని గొల్లలగూడూరు, పెపెర్నపాడులలో ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. అలాగే పట్టణంలోని కోతిసమాధి సబ్‌స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ఉంటుందని, ఉదయం 7.30 నుంచి 11 వరకు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని జేఈ రమేష్ తెలిపారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

పులివెందుల టౌన్ : పట్టణంలోని మెయిన్ బజార్ వినాయకుని ఆలయ సమీపంలో ఉన్న పూజిత మిల్క్‌డైరీ(విజయ) యజమాని బండి రామకృష్ణారెడ్డి, కుమారుడు బండి రామ ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి మధురెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. నాలుగేళ్లుగా భార్య నాగరత్నమ్మ, బావ రామిరెడ్డి జనార్దన్‌రెడ్డి జ్ఞాపకార్థం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో మజ్జిగను అందించడం గొప్ప విషయమన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

వల్లూరు : వల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గంగాయపల్లె, గణేష్‌పురం, ఏ ఓబాయపల్లె, కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోనిప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : కమలాపురం నగర పంచాయతీ ప్రజలు 2024–25 మొదటి, రెండవ ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్నులు ఈ నెల 30వ తేదీలోగా ఏక మొత్తంలో చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో నాలు గు సచివాలయాలతో పాటు నగర పంచాయతీ కార్యాలయంలో పన్నులు చెల్లించడానికి ప్రత్యే క కౌంటర్లు ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు 5 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం


వల్లూరు : ప్రచారంలో పి.రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి


పెద్దపసుపుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వల్లూరు : రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని దిగువపల్లె గ్రామ పంచాయతీలోని దిగువపల్లె, డీ కొత్తపల్లె, మైసూరారెడ్డి కాలనీ, పైడికాలువ గ్రామ పంచాయతీ పరిధిలోని గోసులవారిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి శుక్రవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు హరికేశవరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ కుళాయప్ప, శివారెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవికుమార్‌రెడ్డి, నాగిరెడ్డి, నాగరాజారెడ్డి, జగదీశ్వరరెడ్డి, నాగేంద్రారెడ్డి, గోసులవారిపల్లె సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, గుర్రంపాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు మరోసారి పట్టం కట్టండి

పెద్దముడియం : పైసా అవినీతికి తావులేకుండా అర్హులందరికీ సంక్షేమ లబ్ధి చేకూర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో ఆయన మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కుల భాస్కర్‌రెడ్డి, బాబు రెడ్డి, పద్మనాభరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్వేష్ రెడ్డి, పెద్ద అంజిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, రమేష్ రెడ్డి, లోకేశ్వరరెడ్డి, శ్రీరాముడు, గంగాధర్, ఆలీబాబా, సర్దార్, గుండు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన సాగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అందించిన సంక్షేమ పాలన వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని, సంక్షేమ పాలన సాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కొంగనపల్లి మురళీలతో కలసి పార్నపల్లెరోడ్డు, అంకాలమ్మపేట, గోపివిహార్ వీధి, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డే నియల్‌బాబు, రంగనాథస్వామి ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, జిల్లా యూత్ నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, జశ్వంత్ రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, రంగనాయకులు, రాము, సిద్దయ్య, మాజీ కౌన్సిలర్లు కోళ్లభాస్కర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త రవికుమార్, బలిజ సంఘ నాయకులు సోపాలవీరా, వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, నాగబాబు యాదవ్, పద్మనాభరెడ్డి, సంపత్, రవి, శ్రీరాములు, శ్రీరామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : మండలంలోని ఎర్రిపల్లి, పుత్రాయునిపేట గ్రామాల్లో శుక్రవారం పులివెందుల మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి వైకాపా నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మీ ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, సర్పంచ్ మల్లేశ్వర్‌రెడ్డి, బలరామిరెడ్డి, పుష్పనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జిల్లా యూత్‌వింగ్ కార్యదర్శి పాపయ్య, దూదేకుల సంఘ కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వైస్ ఎంపీపీ వేణు, మాజీ సింగల్‌విండో అధ్యక్షుడు ఈశ్వరయ్య, నాయకులు భూపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఉమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : చంద్రబాబు చెప్పే అపద్దాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని కుప్పం గ్రామం బీసీ కాలనీ, బురుజుపల్లె, పోగులవాండ్లపల్లె, కొప్పులవాండ్లపల్లె, చిన్నమోరయ్యగారిపల్లె, తాండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి జగనన్నను, అవినాష్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీబాలకృష్ణ, సర్పంచ్ గంగయ్య, మాజీ జడ్పీటీసీ జయచంద్ర, ఎంపీటీసీ నౌషాద్, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, డీలర్లు క్రిష్టారెడ్డి, రామచంద్రారెడ్డి, నేతలు ఈశ్వరరెడ్డి, దేవ, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలి

తొండూరు : రాష్ట్రంలో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని గోటూరు గ్రామంలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పులివెందుల అసెంబ్లీ, కడప పార్లమెంట్ స్థానాలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచు వెంకటరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు బండి రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేఏసీ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేలు చేసే వారికే ఓటేయండి

పెండ్లిమర్రి : అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి మేలు చేసేవారికే ఓటు వేయాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి కోరారు. శుక్రవారం ఇసుకపల్లె గ్రామ పంచాయతీలోని ఇసుకపల్లె, కొత్తపేట, హావల్దార్‌పేట, సూరత్‌కాన్‌పల్లె, కొండారెడ్డిపల్లె, శ్రీనువాసపురం గ్రామాలల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ గంగాదేవి, ఎంపీటీసీ లక్ష్మిదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డయ్య, మునెయ్య, శ్రీనువాసులురెడ్డి, కేసిరెడ్డి, శివారెడ్డి, చంద్రారెడ్డి, బాలచెన్నారెడ్డి, నాగమల్లయ్య పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బి.చెర్లోపల్లిలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో ఆయన కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించి సంక్షేమ సారధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. వైఎస్సార్సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, మనోహర్‌రెడ్డి, కృపాకర్ రెడ్డి, గంగయ్య, హాజీవలి, చాణిక్యరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, శివానందరెడ్డి, శాలివాహనరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి


చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని ప్రజలను కోరుతున్న వైఎస్ కొండారెడ్డి


పెండ్లిమర్రి : ఇసుకపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి


సింహాద్రిపురం : వృద్ధురాలిని ఓట్లు అభ్యర్థిస్తున్న వీరశివారెడ్డి, తదితరులు


పులివెందుల : అవ్వను ఓట్లు అభ్యర్థిస్తున్న మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి దుశ్యంత్‌రెడ్డి

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పులివెందుల టౌన్ : శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచారు. పులివెందుల పట్టణంలోని వైఎస్‌వీఆర్‌ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీలో కె.పవిత్ర 974/1000, బైపీసీలో ఎస్ జబీన్ 954, సీఈసీలో అమూల్య 943, హెచ్ఈసీలో బి.రాజకుల్లాయమ్మ 908 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో అల్ఫియాఖాన్ 455/470, బైపీసీలో కె.తహసీన్ 425/440, సీఈసీలో డి.వైజయంతి 477/500, హెచ్ఈసీలో రిచురు 437/500 సాధించారు. మొదటి సంవత్సరంలో 50 శాతం, రెండవ సంవత్సరంలో 63 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే శ్రీసాయి చైతన్య కళాశాల విద్యార్థులు ఎంపీసీ ఫలితాలలో పి.దీవేన 966 మార్కులు, సి.చరణ్ 925 మార్కులు సాధించగా, బైపీసీలో డి.ప్రియనందిని 960 మార్కులు సాధించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.త్రివిక్రమ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మొదటి సంవత్సరంలో 52 శాతం, ద్వితీయ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీ గ్రూపులో ద్వితీయ సంవత్సరంలో పి నాగపద్మజ 1000 మార్కులుకు గాను 972 మార్కులు సాధించారని, మొదటి సంవత్సరంలో ఎస్.శ్రీరామ్ 470 మార్కులకు 457 మార్కులు సాధించారన్నారు.


నాగ పద్మజ


శ్రీరామ్

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 70 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 65 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వై.ఇందు 913 మార్కులు, బైపీసీలో ఆర్.పూజిత 733 మార్కులు, సిఈసీలో సీ.అంజూశ్రీ 895 మార్కులు, ఎంఈసీలో సీ రంగమ్మ 741 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కే స్పందన 393/470, బైపీసీలో ఎన్.దివ్యసాయి 404/440, సిఈసీలో డి.శ్యామల 433/500 మార్కులు సాధించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలో ఉన్న మూడు ప్రభుత్వ కళాశాలలు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా నిలిచాయి. ఈ ఫలితాల్లో మండల టాపర్‌గా కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థిని గీతాంజలి (బైపీసీ)వెయ్యి మార్కులుకు 936 మార్కులు సాధించింది. చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని షహీనా (బైపీసీ) 935 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. గండి గురుకులం కళాశాల మొదటి సంవత్సరం 100 శాతం, ద్వితీయ సంవత్సరం 98.27 శాతం మంది విద్యార్థులు, కేజీబీవి పాఠశాల మొదటి సంత్సరం 88 శాతం, ద్వితీయ సంవత్సరం 100 శాతం మంది విద్యార్థులు, చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 57 శాతం, ద్వితీయ సంవత్సరంలో 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు సెకండ్ ఇయర్ పలితాల్లో ఎస్ ఫిర్‌దోస్ 1000 మార్కులకు 986 మార్కులు సాధించాడు. ఎ.మహలక్ష్మీ 981, పి.భవానిభాయి979, తేజశ్వీని978మార్కులు సాధించారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అక్షర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 448 మార్కులతో షేక్ ఫాతిమా, బైపీసీ విభాగంలో 402 మార్కులతో వైష్ణవిలు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో రేష్మా 920 మార్కులు సాధించింది.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలకు చెందిన పి.మౌనిక 978 మార్కులు, పీవీఎస్‌ఆర్‌ఎం జూనియర్ కళాశాలకు చెందిన కె.అమృత ఎంపీసీలో 957 మార్కులు, బైపీసీలో కె.మున్ని 931 మార్కులు సాధించారు. గురుకుల కళాశాలకు చెందిన కె.హారిక సీఈసీలో 930 మార్కులు సాధించింది.

వలంటీర్ల రాజీనామా

కమలాపురం : స్థానిక 4వ వార్డు సచివాలయంలో పనిచేస్తున్న 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. శనివారం వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ జ్యోతికి అందజేశారు. వలంటీర్ల రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సందర్భంగా 4వ వార్డు సచివాలయంలోని అంజలి, లక్ష్మీ చైతన్య, సరస్వతి, నాగ పద్మావతి, సురేష్, శ్రావణి, ఐశ్వర్య, బుజ్జమ్మ, శశికళ, నాగవేణిలు మాట్లాడుతూ తాము జగనన్నకు మద్దతు తెలుపుతున్నామన్నారు. వలంటీర్ ఉద్యోగం పొంది ప్రజలకు చేస్తున్న సేవలో చాలా సంతోషం ఉందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో జగనన్నకు ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేలా కృషి చేస్తామని వారు వివరించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలోని 17 మంది వలంటీర్లు శుక్రవారం ముకుమ్మడిగా వలంటీర్ల పదవికి రాజీనామా చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌కు రాజీనామా పత్రాలను అందించారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న తమపై తప్పుడు ప్రచారానికి నిరసనగా ఈ రాజీనామాలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం కడప లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.


సీకేదిన్నె : రాజీనామా పత్రాలతో వలంటీర్లు

అంతర్జాతీయ అంతరిక్ష దినోత్సవం

పులివెందుల టౌన్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అంతర్జాతీయ అంతరిక్ష దినోత్సవంపై శుక్రవారం అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఖగోళ విజ్ఞానం కొత్తపుంతలు సంతరించుకుందని, నాసా ద్వారా సూర్యుడి వాతావరణాన్ని పార్కర్ సోలా ద్వారా కనుగొన్నారన్నారు. బాలనారాయణ మాట్లాడుతూ సూర్యుని నుండి వేడి ఎలా వస్తుంది.. బాహ్యవలయంలో ఏ మార్పులు జరుగుతున్నాయి.. సూర్యునికి అత్యంత దగ్గరగా వెళ్లి పరిశోధనలు చేస్తున్నారన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరిక

తొండూరు : మండలంలోని కోరవానిపల్లె గ్రామానికి చెందిన పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరారు. శుక్రవారం పులివెందులలోని వైఎస్ మధురెడ్డి స్వగృహంలో తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డిల సమక్షంలో చావిడి వెంకటరమణ, చావిడి మారెన్న, కొప్పల సుబ్రమణ్యం, శ్రీనివాసులు, ఉదయ్ కుమార్, హరికృష్ణలకు వారు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని హిమకుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ పార్టీలో చేరారు. నెట్‌క్యాప్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరారు. టీడీపీకి చెందిన సీవై రామనాథ్‌రెడ్డి, సీకే వెంకటనాగిరెడ్డి, సి.జయరామకృష్ణారెడ్డి, నితీష్‌రెడ్డి, కె.వెంకటరెడ్డి, సీకే లక్ష్మినారాయణ రెడ్డి, సీవీ రంగారెడ్డి, సీవీ ప్రసాద్‌రెడ్డి, విగ్నేష్‌రెడ్డి కుటుంబాలకు వైఎస్సార్సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్సీపీలోకి ఆహ్వానించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని కుప్పం గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు శుక్రవారం మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి సమక్షంలో వైఎస్ ఆర్‌సీపీలో చేరారు. చిన్నమోరయ్యగారిపల్లెకు చెందిన టీడీపీ నేత, మాజీ డీలర్ వెంగలరెడ్డి, ఆగ్రామ మాజీ సర్పంచ్ పత్తే కృష్ణయ్యతో పాటు మరో 30 కుటుంబాల వారికి మండల ఇన్‌చార్జి కొండారెడ్డి వైఎస్ఆర్‌సీపీ కండు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్రాంహణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ గంగయ్య, పార్టీ నేతలు కృష్ణారెడ్డి, ఈశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, దేవ, రమణారెడ్డి, ఎంపీటీసీ నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.


తొండూరులో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ మధురెడ్డి


సింహాద్రిపురంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి


చక్రాయపేటలో టీడీపీ వారికి కండువా వేసి వైఎస్ఆర్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ కొండారెడ్డి

బలిజలకు అండగా జగనన్న ప్రభుత్వం

- కృష్ణదేవరాయల పాలన కొనసాగింపు
- కాపులకు అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


హాజరైన బలిజ సంఘీయులు

పులివెందుల : బలిజలకు, కాపులకు రాష్ట్ర వ్యాప్తంగా అండగా ఉన్నది జగనన్న ప్రభుత్వమేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గ బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ గొప్పవారి ఆశయాలను ఎవరు ముందుకు తీసుకెళ్తున్నారో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోనే ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చుకున్న శ్రీకృష్ణదేవరాయులు ఆయన పరిపాలనలో దేవాలయాల నిర్మాణం, నీటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ పరిపాలన కొనసాగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాదాపు రూ.100 కోట్లతో ఆలయాల నిర్మాణం, పునఃనిర్మాణం అలాగే ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యమైన గండి దేవాలయానికి రూ.16 కోట్లతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి గండికోట ప్రాజెక్టులో కేవలం 5 నుంచి 6 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే పరిస్థితి ఉండేదన్నారు. అయితే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక కొండాపురం ప్రాంతంలోని 14 గ్రామాలకు రూ.600 కోట్లు ఆర్‌ఎన్‌ఆర్ ప్యాకేజీ చేయించి ఈ ఐదేళ్లలో మూడుసార్లు 27 టీఎంసీల నీటిని నిల్వ చేయడం జరిగిందన్నారు. అలాగే జగనన్న ముఖ్యమంత్రి అయ్యేనాటికి చిత్రావతిలో 3 టీఎంసీల నీరు నిల్వ చేయాలంటే పరిస్థితి గగనంగా ఉండేదన్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చిత్రావతి ప్రాంతంలోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గ్రామాలకు రూ.250 కోట్లు ఆర్‌ఎన్‌ఆర్ ప్యాకేజీ చెల్లించి గడిచిన ఐదేళ్లలో మూడుసార్లు 10 టీఎంసీల చొప్పున నిల్వ చేయడం జరిగిందన్నారు. గడిచిన 16 నెలలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన పేరుతో ఏ రోజైతే ప్రాజెక్టులను సందర్శించాడో ఆ రోజు నుంచి వర్షాలు కురువలేదన్నారు. ఇంతటి కరువు పరిస్థితులు ఏర్పడినా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గండికోటలో 27టీఎంసీలు, చిత్రావతిలో 10 టీఎంసీలు, పైడిపాలెంలో 6 టీఎంసీలు నీరు నిల్వ చేయడం వల్ల కరువులో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు అందుతుందన్నారు. మహానేత వైఎస్సార్, ప్రస్తుత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఎంతో ముందుచూపుగలవారన్నారు. వైఎస్సార్ ఆయన హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగులేటర్‌ను 11వేల క్యూసెక్కుల నుంచి 44వేల క్యూసెక్కుల వరకు పెంచడం వల్ల ఈ రోజు రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందన్నారు. అలాగే పులివెందుల వాసి అయిన దివంగత పాళెం దొరస్వామి నాయుడు ఈ ప్రాంత పిల్లలు బాగా చదువుకుని బాగుపడాలని అహోబిలాపురం ప్రాంతంలో స్థలాన్ని దానంగా ఇచ్చి అప్పట్లో అక్కడ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని స్కూళ్ల అభివృద్ధిలో భాగంగా అహోబిలాపురం స్కూల్‌ను రూ.10 కోట్ల నిధు లతో మోడరన్ స్కూల్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కాపులకు అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు

ప్రస్తుతం జరుగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాపులకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటములు 23 ఎమ్మెల్యే సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జగనన్న 31 ఎమ్మెల్యే సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఎంపీ టిక్కెట్లలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కాపులకు 3 సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 5 సీట్లు కేటాయించిందన్నారు. బలిజలు, కాపులు ఈ విషయాలను గుర్తించుకోవాలన్నారు. జనసేన పోటీచేసే 24 సీట్లలో కేవలం 10 మంది మాత్రమే జనసేన పార్టీకి చెందిన వారని, మిగిలిన 14 సీట్లలో టీడీపీ, బీజేపీకి చెందిన వారు పోటీచేస్తున్నారన్నారు.

చంద్రబాబు అపద్దాలతో మోసపోవద్దు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మరోసారి అపద్దపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడన్నారు. 2014లో చంద్రబాబునాయుడు ఇదే కూటమితో పోటీచేసి అపద్దపు హామీలు ఇచ్చి గెలుపొందడం జరిగిందన్నారు. ఇంటికో ఉద్యోగం, జాబు రావాలంటే బాబు రావాలి, బంగారు రావాలంటే బాబు రావాలి, రైతు, డ్వాక్రా పూర్తి రుణమాఫీ వంటి 600 అపద్దాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. మరలా ఇప్పుడు చంద్రబాబు అదే కూటమితో అపద్దపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడన్నారు. కడపజిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, బలిజసంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, గండి ఆలయ చైర్మన్ కృష్ణతేజ తదితరులు ప్రసంగించారు. సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, నూరుబాషా కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ రసూల్, బలిజ సంఘం నాయకులు, బలిజ సంఘం నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య, కడియాల లక్ష్మినారాయణ, కొంగనపల్లె మురళీ, తోటంశెట్టి హరి, జగన్నాథ్, సోఫాల వీరా, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.